అదనమే అధికం..

- ట్రూఅప్, సర్దుబాటు ఛార్జీల బాదుడు
- వాడకం తగ్గినా మోగిన విద్యుత్ బిల్లు
- బిల్లుల్లో రూ.150 నుంచి రూ.350 వరకూ పెరుగుదల

కల్లూరు మండలంలోని వీకర్ సెక్షన్ కాలనీలోని ఓ వినియోగదారునికి సాధారణంగా రూ.వంద నుంచి రూ.170 వరకూ విద్యుత్ బిల్లు వచ్చేది. గతేడాది నవంబర్ నెలలో రూ.113, డిసెంబర్ నెలలో రూ.164 విద్యుత్ బిల్లు వచ్చింది. అప్పుడు వాడినట్లుగానే ఇప్పుడు 35 యూనిట్లే వాడినా ఈ నెల రూ.229 బిల్లు వచ్చింది. విద్యుత్ వాడకానికి రూ.49.40 మాత్రమే కాగా ఎఫ్‌పిపిసిఎ (2022-06) పేరుతో రూ.60.90, ఎఫ్‌పిపిసిఎ (2023-05) పేరుతో రూ.50.23, ఎఫ్‌పిపిసిఎ (2025-01) పేరుతో రూ.10.80, ట్రూఅప్ ఛార్జీల పేరుతో రూ.21.37 బాదుడు వేశారు. ఎనర్జీ ఛార్జీలకు మూడు రెట్లుగా రూ.143.3 అదనపు భారం పడింది.

కర్నూలు నగరంలోని శ్రీరామ్ నగర్‌కు చెందిన ఓ వినియోగదారునికి గత నెల రూ.627 విద్యుత్ బిల్లు రాగా ఈ నెల ఏకంగా రూ.833 బిల్లు వచ్చింది. అందులో ఎఫ్‌పిపిసిఎ (2022-06) పేరుతో రూ.75.05, ఎఫ్‌పిపిసిఎ (2023-05) పేరుతో రూ.56.16, ఎఫ్‌పిపిసిఎ (2025-01) పేరుతో రూ.38, ట్రూఅప్ ఛార్జీల పేరుతో రూ.42.38 బాదుడు వేశారు. ఈ ఒక నెలలోనే రూ.211.59 అదనపు భారం పడింది.

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

ఉమ్మడి కర్నూలు జిల్లాలో దాదాపు 12 లక్షల వరకూ గృహ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. వీటిలో మూడొంతుల విద్యుత్ కనెక్షన్లు సామాన్య, మధ్యతరగతి ప్రజానీకానివే. రెక్కాడితేగాని, డొక్కాడని కుటుంబాలు అనేకం ఉన్నాయి. విద్యుత్ బిల్లుల పేరుతో ప్రభుత్వాలు జనాన్ని పీక్కుతింటున్నాయి. వాడుకున్న కరెంటుకు కాకుండా ఫిక్స్‌డ్ ఛార్జీ, కస్టమర్ ఛార్జీ, ఇడి, సర్‌ఛార్జి, ఇడి ఐఎన్‌టి, మూడు విడతల ఎఫ్‌పిపిసిఎ, ట్రూప్ అప్ ఛార్జీల పేరుతో వీర బాదుడు బాదుతోంది. వాడుకున్న కరెంటుకు, వస్తున్న బిల్లుకు సంబంధం లేకుండాపోయిందని లబ్ధిదారులు వాపోతున్నారు. శీతాకాలంలో విద్యుత్ వాడకం తక్కువగా ఉంటుంది. ఇప్పుడు ఇంత పెద్దమొత్తంలో బిల్లు వస్తే వేసవిలో పరిస్థితి ఏమిటనే భయం అందరినీ వెంటాడుతోంది. చిరువ్యాపారులు సైతం కరెంటు బిల్లులు చూసి గుండెలు బాదుకుంటున్నారు. దీంతో ఆ భారంసైతం జనాలపై పడనుంది. విద్యుత్ భారాల విషయంలో ప్రభుత్వం తీరు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విద్యుత్ ఛార్జీల పెంపుదలపై అప్పటి వైసిపి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేసిన టిడిపి, బిజెపి, జనసేన, ఇప్పుడు కూటమి కింద అధికారంలోకి వచ్చిన తర్వాత మరింత దారుణంగా వ్యవహరిస్తున్న పరిస్థితి కన్పిస్తోంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకలా.. అధికారంలోకి వచ్చాక మరోలా రాజకీయ పార్టీలు వ్యవహరిస్తున్నాయనే చర్చ జనాల్లో సాగుతోంది. సామాన్య ప్రజానీకం ఆదాయాల్లో మాత్రం పెరుగుదల ఉండటం లేదు. నిత్యావసర వస్తువుల నుంచి కూరగాయల ధరలు వరకూ అన్నింటి ధరలూ ఆకాశాన్నంటుతున్నాయి. పెట్రోల్, డీజిల్ ధరలు సెంచరీ దాటేసిన పరిస్థితి ఉంది. కందిపప్పు, మినపప్పు వంటి ధరలు కిలో దాదాపు రూ.150 వరకూ పలుకుతున్నాయి. వంటనూనె కిలో రూ.140కుపైనే ఉంది. ఉల్లిపాయలు కిలో రూ.50కిపైనే పలుకుతోంది. ఇతర కూరగాయల ధరలు కిలో రూ.40 నుంచి రూ.80 వరకూ పెరిగిన పరిస్థితి ఉంది. మరోపక్క విద్యుత్ ఛార్జీల పెంపుతో సామాన్య ప్రజానీకం విలవిల్లాడుతోంది. పెను భారాలు మోపుతూ పాలకులు వ్యవహరిస్తున్న తీరుపై జనాగ్రహం పెల్లుబికుతోంది. వైసిపి ఓటమికి ప్రధాన కారణం తొమ్మిదిసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచడమే. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే అదనపు ఛార్జీల పేరుతో రెండుసార్లు విద్యుత్ ఛార్జీల మోత మోగించింది. దీంతో కూటమి ప్రభుత్వంపై జనాల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది.

ఒకే ఇంటికి గత మూడు నెలలుగా పెరుగుతూ వచ్చిన విద్యుత్ బిల్లు

పశువుల సంరక్షణ మన బాధ్యత

- గాలి కుంటు వ్యాధి టీకాలో జిల్లా ప్రథమ స్థానం
- రాయితీ కింద జొన్న, మొక్కజొన్న దానా పంపిణీ
- ప్రతి ఒక్కరూ పశువులకు బీమా చేయించాలి
- ప్రజాశక్తితో పశుసంవర్ధక శాఖ జెడి డాక్టర్ గుడివాడ శ్రీనివాస్

ప్రజాశక్తి - కర్నూలు అగ్రికల్చర్

దేశానికి వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమ కూడా అవసరమని, అలాంటి పాడి పరిశ్రమ పెంపునకు కృషి చేస్తున్నట్లు పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ గుడివాడ శ్రీనివాస్ అన్నారు. పశువులను పెంపొంచడం మన బాధ్యతని, పశు పోషణ వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. పశువులకు వచ్చే ఎలాంటి రోగాలకు అయిన వైద్యాన్ని అందించడానికి ప్రభుత్వం అన్ని సహకారాలు అందిస్తోందని..టోల్ ఫ్రీ నంబర్ 1962కు కాల్ చేస్తే ఇంటివద్దకే అంబులెన్స్ వచ్చి పశువులకు వైద్యం అందిస్తుందని వెల్లడించారు. ప్రజాశక్తితో ఆయన ముఖాముఖిగా మాట్లాడారు..

జిల్లాలో ఆవులు,గేదెలు,ఎన్ని ఉన్నాయి?

జెడి : జిల్లాలో ఆవులు అంటే తెల్లజాతి పశువులు ఎద్దులు, ఆవులు, దూడలు, 2,35,586, గేదెలు 1,26,784, మేకలు, గొర్రెలు 14 లక్షల దాకా, కోళ్లు 6 లక్షల దాకా ఉన్నాయి.

పశువుల వైద్యాన్ని ఎలా అందిస్తున్నారు?

జెడి : జిల్లాలో పశువులకు చాలా అనారోగ్యాలు వస్తున్నాయి. ముఖ్యంగా గాలికుంటు వ్యాధులు ఎక్కువగా ఉన్నాయి. ఈ వ్యాధి వల్ల చాలా పశువుల ప్రాణాలు పోతున్నాయి.

గాలికుంటు వ్యాధి నివారణకు ఎలాంటి చర్యలు తీసుకున్నారు?

జెడి : జిల్లాలో గాలికుంటు వ్యాధులకు 3,25,000 టీకాలు టార్గెట్ గా తీసుకున్నాం. అందులో భాగంగా ఇప్పటికి 70 శాతం టీకాలు పూర్తి చేశాం. రాష్ట్రంలో అత్యధిక టీకాలు వేసిన వాటిలో కర్నూలు జిల్లా ప్రథమ స్థానంలో ఉంది.

పశువులకు ఎలాంటి వ్యాధులు సంభవిస్తున్నాయి?

జెడి : పశువులకు బ్రుసెల్లా వ్యాధి రాకుండా 8 నెలల వయసున్న ఆవు దూడలకు 8వేల వ్యాక్సిన్‌లు వేయాలి. ఇప్పటికి 6వేల వ్యాక్సిన్ లు వేయడం జరిగింది. అలాగే పశువులకు పారుడు రోగం (పీపీఆర్) గేదెల్లో వస్తుంది. ఆ రోగాన్ని ముందుగా గుర్తించి వ్యాక్సిన్‌లు మొదలు పెట్టాం. రైతులు అప్రమత్తంగా ఉండి పశువుల ప్రాణాలు కాపాడాలి.

పాడి రైతులకు గోకులాలు నిర్మాణం ఎంతవరకు వచ్చింది?

జెడి : జిల్లాలో రైతులకు 1200 నూతన గోకులాలు కట్టించడానికి ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. రైతుల నుండి దరఖాస్తు లు తీసుకున్నాం. వాటికి 90 శాతం రాయితీని ప్రభుత్వం ఇస్తుంది. 10 శాతం రైతు వాటా ఉంటుంది. త్వరలో నిర్మాణం డ్వామా ద్వారా చేపడతాం.

పశువులకు పశుగ్రాసం అందిస్తున్నారా?

జెడి: జిల్లాలో హైబ్రిడ్ మొక్క జొన్న 10 టన్నులు,హైబ్రిడ్ జొన్న 10 టన్నులు పశుగ్రాసం, దానా ఒక రైతుకు 25 కేజీల చొప్పున అందిస్తున్నాం. కావలిసిన రైతులు తీసుకోవచ్చు.

పశువులకు బీమా సౌకర్యం ఉందా?

జెడి : జిల్లాలో పశువులకు బీమా ప్రభుత్వ వాటాగా రూ.11 లక్షలు మంజూరు చేసింది. దాదాపు 70 శాతం బీమా పూర్తి చేశాము. ప్రతి రైతు కూడా పశువులకు బీమా చేయించాలి. జిల్లాలో ఇప్పటిదాకా మృతి చెందిన పశువులకు మొత్తం బీమా చెల్లించాం.

పశులకు సేవలు ఎలా అందిస్తున్నారు?

జెడి : జిల్లాలో అన్ని పశువుల ఆసుపత్రులలో వైద్యాన్ని అందిస్తున్నాం. అలాగే టోల్ ఫ్రీ నంబర్ 1962కు ఫోన్ చేస్తే ఉచిత పశువుల అంబులెన్స్ ఇంటివద్దకే వచ్చి వైద్యాన్ని అందిస్తుంది. ఈ సేవలను పాడి రైతులు ఉపయోగించుకోవాలి.

జిల్లాలో శిథిలావస్థకు చేరిన పశుసంవర్ధక శాఖ భవనాలు ఎన్ని ఉన్నాయి. వాటి పరిస్థితి ఎలా వుంది?

జెడి : జిల్లాలో మొత్తం 153 భవనాలు ఉన్నాయి. అందులో 25 భవనాల దాకా శిథిలావస్థకు చేరాయి. వాటి వివరాలు ఉన్నతాధికారులకి నివేదించాం. వారి నిర్ణయం మేరకు చర్యలు తీసుకుంటాం.

డాక్టర్లు అందుబాటులో లేరు..గోపాల మిత్రల ద్వారా వైద్యం అందిస్తున్నారు అనే ఆరోపణలు ఉన్నాయి...?

జెడి : అలా ఎప్పుడూ జరగదు. డాక్టర్లు అందరూ పశువైద్య శాలలో సేవలు అందిస్తున్నారు. ఉచిత అంబులెన్స్‌లలో కూడా డాక్టర్లు వెళ్తున్నారు. అలాంటి ఫిర్యాదులు ఉంటే కచ్చితంగా చర్యలు తీసుకుంటాం. డాక్టర్లు అందరూ సేవల్లో ఉన్నారు.

కృత్రిమ గర్భధారణ ఎలా నిర్వహిస్తున్నారు?

జెడి : జిల్లాలో ఏప్రిల్ నుండి జూలై దాకా 19,589 శాంపిల్స్‌ను తీసాము. టార్గెట్‌కు అనుగుణంగా సిబ్బంది అందరూ సేకరిస్తున్నారు. ఇది భారత్ పశు సదన్ యాప్‌లో ఎప్పటికపుడు నమోదు చేయాలి.

పాడి రైతులకు మీరు ఇచ్చే సలహాలు..సూచనలు..?

జెడి: జిల్లాలో ఉండే పాడి రైతులు పశువుల ప్రాణాలు కాపాడాలి. ప్రతి ఒక్కరు బీమా చేయించండి. పశు పోషణ పెంచేలా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి. టీకాలు వేయించాలి. రోగాల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలి. ఎలాంటి సేవలు అయినా అందించడానికి డాక్టర్లు, పశుసంవర్ధక శాఖ సేవలు అందిస్తుందని కోరుతున్నాం.

నేడు 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ ద్వారా సోమవారం కలెక్టరేట్లోని సునయన ఆడిటోరియంలో గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని రెవెన్యూ మున్సిపల్ మండల కేంద్రాల్లో ఈ కార్యక్రమం నిర్వహిస్తారన్నారు.

రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యం

- జిల్లా ఎస్‌పి విక్రాంత్ పాటిల్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

జిల్లాఎస్‌పి విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు పోలీసులు జిల్లాలో విజిబుల్ పోలీసింగ్ పెంచి రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా చర్యలు చేపట్టారు. విజిబుల్ పోలీసింగ్ పెంచి ప్రజల్లో భద్రత భావం పెంపొందించే విధంగా పోలీసులు చర్యలు చేపట్టారు. గత వారం రోజులలో పోలీసులు తీసుకున్న చర్యలను జిల్లా ఎస్‌పి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రోడ్డు భద్రతా నిబంధన ఉల్లంఘనలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. ఎస్‌పి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు, సిబ్బంది వాహనాల తనిఖీలు చేపట్టారు. గత వారం రోజులలో రోడ్డు భద్రత నిబంధనలు ఉల్లంఘించిన వాహన చోదకుల పై ఎంవి ఇ - చలాన్ కేసులు మొత్తం 2,966 నమోదు చేసి రూ. 6,96,770 ల జరిమానాలు విధించారు. ఓపెన్ డ్రింకింగ్ కేసులు 659 , డ్రంకన్ డ్రైవ్ కేసులు 316 నమోదు చేశారు. జిల్లాలో ఎక్కడైనా రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంటే వెంటనే డయల్ 100 లేదా డయల్ 112 లేదా సంబంధిత పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్‌పి జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఎఎన్ఎం గ్రేడ్-3 పోస్టుల భర్తీ చేపట్టాలి

- సిఐటియు డిమాండ్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

వైద్య శాఖలో ఎఎన్ఎం గ్రేడ్ 3 పోస్టుల భర్తీని హెల్త్ సెక్రటరీలకు ప్రమోషన్లు ఇచ్చి వెంటనే చేపట్టాలని యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ యూనియన్ నాయకులు గ్రామ వార్డు హెల్త్ సెక్రటరీస్ రాష్ట్ర కార్యదర్శి సంధ్యారాణి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజిబాబు, నంద్యాల జిల్లా సిఐటియు కార్యదర్శి ఎ.నాగరాజు డిమాండ్ చేశారు. హెల్త్ సెక్రటరీస్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు గ్రామ వార్డు హెల్త్ సెక్రటరీస్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మహేశ్వరం అధ్యక్షతన కార్మిక కర్షక భవన్‌లో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ కడప జిల్లాలో ఈనెల 12 నుండి ప్రమోషన్లు ఇస్తున్నట్లు తెలిసిందన్నారు. కర్నూలులో నంద్యాల జిల్లాలలో కూడా ప్రమోషన్లు వెంటనే చేపట్టాలని వారి కోరారు. ఒక్కో జిల్లా ఒక్కో సమయంలో చేపట్టడం వల్ల జోనల్ పరిధిలో ఒక్కోసారి ప్రమోషన్లు పొందే సమయంలో సమస్యలు తలెత్తుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎటువంటి అవినీతికి చోటు లేకుండా ప్రమోషన్ల ప్రక్రియ చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో పద్మావతి ,మంజుల, విజయ కుమారి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సంధ్యారాణి

కెవి సుబ్బారెడ్డి కళాశాల గుర్తింపు రద్దు చేయాలి : అమర్

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

కెవి సుబ్బారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ముందస్తు అడ్మిషన్ల పేరుతో అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారని ప్రొఫెషనల్ స్టూడెంట్స్ నెట్వర్క్ జిల్లా కన్వీనర్ అమర్ పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని ఆయన విలేకరులతో మాట్లాడుతూ కెవి సుబ్బారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం ముందస్తు అడ్మిషన్ల పేరుతో అడ్మిషన్ చేసుకొని డబ్బులు కూడా విద్యార్థుల నుండి వసూలు చేశారన్నారు. సదరు అడ్మిషన్ చేసుకున్న విద్యార్థికి చెల్లించిన డబ్బులు వెనక్కు ఇవ్వాలని కోరితే ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ట్రైనింగ్ ప్లేస్‌మెంట్ పేరుతో వసూలు చేయడం, సెమిస్టర్ పరీక్షలకు యూనివర్సిటీ నిర్దేశించిన ఫీజు కంటే అదనంగా వసూలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ఫీజు కంటే విద్యార్థుల నుండి అదనంగా వసూలు చేస్తున్నారన్నారు. డోన్ మండలం వెంకట్ నాయన పల్లి గ్రామానికి చెందిన కుసులూరు అశోక్ ఎబిఎ అడ్మిషన్ కోసం రూ.5వేలు చెల్లిస్తే తిరిగి అడ్మిషన్ డబ్బులు వెనక్కు ఇవ్వలేదని తెలిపారు. కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు పరీక్షల ఫీజు యూనివర్సిటీ నిర్దేశించిన వాటికంటే ఎక్కువ వసూలు చేశారన్నారన్నారు. బిల్డింగ్ ఫీజు పేరుతో భారీగా వసూలు చేయడం, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ పేరుతో అక్రమంగా విద్యార్థుల నుండి భారీగా డబ్బులు వసుళ్ళకు పాల్పడుతున్నారన్నారు. ఎవరైనా విద్యార్థులు ఎందుకని ప్రశ్నిస్తే వారిపై ఇంటర్నల్ మార్కులు రావాలంటే కట్టాలని బెదిరిస్తున్నారని చెప్పారు. కెవి సుబ్బారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న అక్రమాల పైన జెఎన్‌టియు, ఉన్నత విద్య శాఖ మండలి అధికారులు విచారణ చేసి గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థులతో కలిసి ఆందోళనకు దిగవలసి వస్తుందని హెచ్చరించారు.

పాఠశాలలను యథాతథంగా కొనసాగించాలి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

విద్యాశాఖ మోడల్ ప్రాథమిక పాఠశాలల ఏర్పాటు పేరుతో అనేక గ్రామాల్లో ప్రాథమిక , ప్రాథమికోన్నత పాఠశాలల మూసివేతకు చర్యలు తీసుకోవడం తగదని ఎస్‌టియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్ గోకారి, టికె జనార్దన్ ,రాష్ట్ర ఉపాధ్యక్షులు బి వెంకటేశ్వర్లు అన్నారు. పాఠశాలలను యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఆదివారం కర్నూలు ఎస్‌టియు భవన్‌లో నిర్వహించిన విస్తృతస్థాయి సమావేశంలో వారుమాట్లాడారు. జీవో నెంబర్ 117 రద్దును స్వాగతిస్తున్నామని తదనంతరం ఏర్పాటు చేయబోయే ప్రైమరీ మోడల్ పాఠశాలల కొరకు దగ్గరలో ఉన్న ప్రాథమిక పాఠశాలలోని 3,4,5 తరగతుల విలీనం చేయడాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. బడుగు,బలహీన, మైనారిటీ దళిత వర్గాల విద్యార్థులకు ప్రాథమిక విద్య దూరం కాకుండా చూడాలన్నారు. సిపిఎస్ జిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు.

ఉపాధి పనులు అరకొర

- వలస బాట పడుతున్న కూలీలు
- ఫీల్డ్ అసిస్టెంట్లపై అధికార పార్టీ నేతల ఒత్తిడి - మొక్కుబడిగా డ్వామా పర్యవేక్షణ

ప్రజాశక్తి -కర్నూలు కలెక్టరేట్

గ్రామాల్లో ఉపాధి హామీ పనులు లేకపోవడంతో కూలీలు వలసబాట పడుతున్నారు. గ్రామాల్లో ఉపాధి పనులను పెట్టేందుకు వెళుతున్న ఫీల్డ్ అసిస్టెంట్లపై అధికార పార్టీ నేతలు ఒత్తిళ్లు గురిచేస్తుండడంతో అనేక చోట్ల పనులను పెట్టేందుకు ముందుకు రావడం లేదు. ఈ పథకం పనులను డ్వామా అధికారులు మొక్కుబడిగానే పర్యవేక్షణ చేస్తున్నారు.

జిల్లాలో గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మొత్తం 3,23,405 జాబ్ కార్డులు ఉన్నాయి. ఇందులో దాదాపుగా 6,13620 ఉపాధి కూలీలు ఉన్నారు. జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలోని అన్ని మండలాల నుండి ఇప్పటికే ఉపాధి కూలీలు వలసలు వెళ్తున్నారు. అనేక గ్రామాల్లోని ఉపాధి కూలీల కుటుంబాలు ఇతర ప్రాంతాల్లో పనులు చేసుకునేందుకు వలస బాట పట్టారు. హైదరాబాద్ చెన్నై బెంగళూరు, గుంటూరు తదితర ప్రాంతాలకు పనుల కోసం వెళ్తున్నారు. గతేడాది డిసెంబర్ నెలాఖరు నుండి ప్రారంభమైన వలసలు జనవరి సంక్రాంతి పండుగ తర్వాత మరిన్ని వలసలు పెరిగాయి.

50వేల మంది కూలీలు పనులకు హాజరు : జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద పనులకు రోజువారీగా లక్ష మంది కూలీలు పనుల కల్పనకు లక్ష్యంగా పెట్టారు. రోజువారీగా కేవలం 50వేల మంది ఉపాధి కూలీలు పనులకు హాజరవుతున్నారు. పనులకు పశ్చిమ ప్రాంతంలో అనేక మండలాల్లో కూలీల హాజరు సంఖ్య తక్కువగానే నమోదవుతుంది. ఇటీవల కాలంలో ఫీల్డ్ అసిస్టెంట్ల పై అధికార పార్టీ నేతలు బెదిరింపులకు గురి చేస్తున్నారు. అనేక గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లను పనులను పెట్టించకుండా వారిని బెదిరిస్తున్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లను కూడా తొలగించాలంటూ డ్వామా పిడికి సిఫార్సులు అందుతున్నాయి. అధికార పార్టీ నేతల నుంచి వస్తున్న సిఫార్సులతో ప్రాజెక్ట్ డైరెక్టర్ కూడా ఫీల్డ్ అసిస్టెంట్ల తొలగింపుకు చర్యలు చేపడుతున్నారు. అనేక తప్పుడు కారణాలతో ఫీల్డ్ అసిస్టెంట్లను తొలగిస్తున్నారు. దీని వల్ల కూడా గ్రామాల్లో ఉపాధి హామీ పథకం ఆచరణకు నోచుకోవడం లేదు. ఉపాధి పనులకు హాజరవుతున్న వారి సంఖ్య తగ్గుతున్నప్పటికీ డ్వామా ఎపిడిలు, ఎపిఒలు పట్టించుకోవడం లేదు. క్షేత్రస్థాయి వెళ్లి ఉపాధి పనులు కల్పనకు సంబంధించి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలను జారీ చేసినప్పటికీ ఎక్కడ ఆచరణకు నోచుకోవడం లేదు.జిల్లాలో గతేడాది కంటే ఈ ఏడాది ఉపాధి పనులకు హాజరవుతున్న వారి సంఖ్య తగ్గిపోయింది.

ఉపాధి కూలీల సంఖ్య పెంచుతాం

జిల్లాలో ఉపాధి కూలీల సంఖ్యను పెంచేందుకు చర్యలు తీసుకుంటాం. ప్రస్తుత ఫిబ్రవరి, మార్చి నెలలో లక్ష మందికి పైగా పనులు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇప్పటికే క్షేత్రస్థాయి అధికారులకు ఉపాధి హామీ పనుల కూలీల సంఖ్య పెంచాలని ఆదేశాలు జారీ చేశాం. ఉపాధి పనుల కల్పనపై అవగాహన కల్పిస్తున్నాం.

- వెంకటరమణయ్య డ్వామా పిడి.

వలసలు నివారణకు చర్యలు తీసుకోవాలి

జిల్లాలో ఉపాధి కూలీల వలసల నివారణకు సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలి. ఉపాధి కూలీలకు చేసిన పనులకు సంబంధించిన కూలి డబ్బులను కూడా వెంటనే జమ చేయాలి. ఆరు వారాలుగా పెండింగులో ఉన్న ఉపాధి కూలీల బకాయి వేతనాలను విడుదల చేయాలి. పనులకు హాజరవుతున్న కూలీలందరికీ పే స్లిప్పులు ఇవ్వాలి.

- కెవి. నారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి.

ఎస్‌ఎఫ్‌ఐ కర్నూలు నగర నూతన కమిటీ ఎన్నిక

- అధ్యక్ష, కార్యదర్శుల అబూబకర్, సాయి ఉదయ్

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

ఎస్ఎఫ్ఐ కర్నూల్ నగర మహాసభ స్థానిక కొత్త బస్టాండ్ దగ్గర ఉన్న కే.కే భవన్‌లో నగర ఉపాధ్యక్షులు అబ్బు అధ్యక్షతన నిర్వహించారు. మహాసభ సూచిక స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం లక్ష్యాలతో కలిగిన పతాకాన్ని ఎస్ఎఫ్ఐ నగర్ ఉపాధ్యక్షులు అబ్బు ఎగురవేశారు. అనంతరం ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆనంద్ బాబు, ఎస్ఎఫ్ఐ కర్నూలు జిల్లా కార్యదర్శి అబ్దుల్లా, కర్నూల్ నగర కార్యదర్శి సాయి ఉదయ్, ఎస్ఎఫ్ఐ కర్నూలు జిల్లా గర్ల్స్ కన్వీనర్ కె.సంయుక్త మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ విద్య విధానాన్ని నాశనం చేసే విధంగా నూతన విద్యా విధానం అమలవుతుందన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉపాధ్యాయుల ఖాళీలు భర్తీ చేయకుండా విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసే రకంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుంది అన్నారు. జూనియర్ కాలేజీల్లో, డిగ్రీ కాలేజీల్లో విద్యార్థులకి సరైన సౌకర్యాలు లేని పరిస్థితుల్లో చదువులు నడుస్తున్నాయన్నారు. సంక్షేమ హాస్టల్లో విద్యార్థుల జీవితాలు దుబ్బర పరిస్థితుల్లో ఉన్నాయి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులు చదువుకోవాలంటే భయానక పరిస్థితులు ఉన్నాయన్నారు. అలాంటి పరిస్థితులు చూసి కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల వైపు తల్లిదండ్రులు పిల్లలను చదివించడం కోసం మొగ్గు చూపే పరిస్థితులు ఉన్నాయన్నారు. మహాసభలో నిర్ణయించిన కర్తవ్యాలను విద్యా వ్యవస్థని కాపాడుకోవడం కోసం విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామన్నారు. మహాసభలో డివైఎఫ్ఐ నగర కార్యదర్శి హుస్సేన్ భాష సాహర్దిక సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నగర కమిటీ సభ్యులు యోగి, యువరాజ్, రాజు మునీర్, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం నూతన నగర కమిటీని ఎన్నుకున్నారు. నగర అధ్యక్ష కార్యదర్శులుగా అబుబకర్, సాయి ఉదయ్ నగర ఉపాధ్యక్షులుగా ఆర్యన్, మల్లేష్, అంజి నగర సహాయ కార్యదర్శులుగా పృథ్వి, ఎలా కృష్ణ , ఆదిత్య, నగర కమిటీ సభ్యులుగా 15 మంది ఎన్నికయ్యారు.

మాట్లాడుతున్న ఆనంద్‌బాబు

అబూ బకర్

సాయి ఉదయ్

మాట్లాడుతున్న నాయకులు ఎస్ఎ.సుభాన్

వక్ఫ్ చట్ట సవరణను రద్దు చేయాలి

- ఆవాజ్ రాష్ట్ర కమిటీ నేతలు డిమాండ్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్ : వక్ఫ్ చట్ట సవరణను రద్దు చేయాలని, కేరళ రాష్ట్ర ప్రభుత్వం తరహాలో ఎపి అసెంబ్లీలో తీర్మానం కూటమి ప్రభుత్వం కూడా వక్ఫ్ చట్ట సవరణ రద్దు చేయాలనే అసెంబ్లీలో తీర్మానం చేయాలని ఆవాజ్ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు ఎస్ఎ.సుభాన్, రాష్ట్ర కమిటీ సభ్యులు పి.ఇక్బాల్ హుస్సేన్, ఎస్ఎండి.షరీఫ్‌లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కోరారు. ఆదివారం సూర్జిత్ భవన్‌లో నాసిర్ అధ్యక్షతన ఆవాస్ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఎస్ఎ.సుభాన్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ కనుసన్నలలో పని చేస్తుందన్నారు. దళితులకు, మైనార్టీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను, అనేక రకాల చట్టాలను కాలరాస్తుందన్నారు. రాజ్యాంగాన్ని పక్కనపెట్టి ఆదానీ, అంబానీలను కాపాడుకోవడం కోసం బిజెపి పని చేస్తుందని అన్నారు. అందులో భాగంగానే ఈ వక్ఫ్ ఆస్తులకు సంబంధించి చట్ట సవరణను తీసుకొని వస్తుందని, టిడిపి నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం, వైసిపి జగన్ ఎంపీలు పార్లమెంట్లో వ్యతిరేకించాలని డిమాండ్ చేశారు. బీహార్ జెడియు నితీష్ కుమార్ మద్దతు ఇవ్వకూడదని విజ్ఞప్తి చేశారు. ముస్లిం మైనార్టీల పైన ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా బిజెపి ప్రభుత్వం చేస్తున్న ఈ చట్ట సవరణకు గట్టిగా తమ గొంతు వినిపించి రద్దయ్యే వరకు పోరాడాలని కోరారు. లేనిపక్షంలో ముస్లిం ప్రజా సంఘాలతో పాటు ఇతర సెక్యులర్ సంస్థలను, ప్రజానీకాన్ని సమీకరించి కూటమి ప్రభుత్వానికి, వైసిపికి తగిన గుణపాఠం చెప్పేలా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అబ్దుల్, నాసిర్ అహ్మద్,ఇలియాస్ ,అబ్దుల్ నయీమ్, చాంద్‌బాషా, శాలిబాష, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఆర్థోపెడిక్ సేవలు

- డాక్టర్ కార్తీక్

ప్రజాశక్తి-పత్తికొండ : నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండలో ఆర్థోపెడిక్ సేవలను అందుబాటులో ఉన్నాయని డాక్టర్ టి.కార్తీక్ పేర్కొన్నారు. ఆదివారం కార్తీక్ బోన్ జాయింట్ అండ్ స్పిన్ క్లినిక్‌లో ప్రజాశక్తితో ఎంఎస్ ఆర్థో డాక్టర్ టి.కార్తీక్ మాట్లాడారు. మోకాలు, నడుము, కీళ్ళు, ఎముకల నొప్పులతో బాధపడేవారికి సరైన వైద్య సేవలు ఉన్నాయన్నారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడి కాళ్ళ ,చేతులు విరిగిన రోగులకు ఆపరేషన్ ద్వారా చికిత్స అందిస్తున్నామని అన్నారు. పత్తికొండలో సోమ, గురు, శని వారాలలో అందుబాటులో ఉంటానని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లోనూ 9515316440 సంప్రదించాలని అన్నారు. 24/7 వైద్య సేవలను పట్టణ, గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఎస్‌సి కాలనీలో రోడ్డుకోసం నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు

ఎస్‌సి కాలనీలో రోడ్డు నిర్మాణం చేపట్టాలి

సిపిఎం నిరసన

ప్రజాశక్తి-ఎమ్మిగనూరు

ఎమ్మిగనూరు పట్టణంలోని పాతఎస్‌సి కాలనీలో ఆర్‌సిఎం చర్చి నుండి పెద్ద కమేళ వరకు ఆర్‌సిఎం చర్చి నుండి కొత్త ఎస్‌సి కాలనీ వరకు రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో రోడ్డుపై నిరసన తెలిపారు. సిపిఎం పట్టణ నాయకులు సురేష్ అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమంలో సిపిఎం నాయకుడు గోవిందు, సురేష్, ఆంథోనీ, రాజు మాట్లాడారు. 40 సంవత్సరాల నుండి రోడ్డు నిర్మాణం చేపట్టకపోవడం వల్ల స్థానిక ప్రజలు చాలా ఇబ్బందులు ప్రమాదాలకు గురవుతున్నారని ప్రభుత్వాన్ని విమర్శించారు. ప్రధానంగా వయోవృద్ధులు, పిల్లలు వర్షాకాలంలో అనేక ప్రమాదాలకు గురయ్యారన్నారు. ద్విచక్ర వాహన దారులు ప్రమాదాలకు గురై ఆసుపత్రి పాలయ్యారన్నారు. అయినా గత ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదన్నారు. మున్సిపల్ కమిషనర్ బెందర్ద వేణామని, పనులు మొదలయితాయని స్థానిక ప్రజల అనేక సందర్భాలలో వినతి పత్రాలు సమర్పించినా, ఉలుకు, పలుకు లేకపోవడం ప్రజల పట్ల నిర్లక్ష్యానికి కారణమని అన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ పాలకవర్గం వెంటనే స్పందించి రోడ్డు నిర్మాణ పనులను మొదలుపెట్టాలని కోరారు. రోడ్డు నిర్మాణ పనులు ఆలస్యమైతే స్థానిక ప్రజలను సమీకరించి ఆందోళన చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రంగన్న, బజారి, సుభాన్, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

కర్ణాటక మంత్రిని పూలమాల, శాలువాతో సత్కరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కర్ణాటక మంత్రిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

ప్రజాశక్తి-కోసిగి

కర్ణాటక మైనర్ ఇరిగేషన్ అండ్ సైన్స్ శాఖ మంత్రి ఎన్.ఎస్.బోసు రాజును ఆదివారం కోసిగి దొరల కుటుంబీకులు శ్రీనివాస రాజుదొర, మంత్రాలయం కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మురళీకృష్ణంరాజు దొర మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూలమాలతో సత్కరించారు. కర్ణాటక రాష్ట్ర రాయచూర్ జిల్లా నుంచి కోసిగి మీదుగా ఉరుకుంద ఈరన్న స్వామి దేవాలయానికి వెళ్లే సమయంలో కలిసినట్లు తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ మంత్రాలయంలో కాంగ్రెస్ పార్టీని బలపరిచేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. మంత్రి రావడంతో ట్రాఫిక్ అంతరాయం లేకుండా పోలీసులు ట్రాఫిక్ క్లియర్ చేశారు. ఈ కార్యక్రమంలో రాయచూర్ మేయర్ జయన్న, శాంతప్ప, సతీష్‌దొర, అబి, చేతన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి రైతు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

-ఎఒ జయలక్ష్మి

ప్రజాశక్తి-చిప్పగిరి

మాట్లాడుతున్నఎఒ జయలక్ష్మి

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పొలం ఉన్న ప్రతి రైతు కూడా రైతు సేవ కేంద్రాలకు వెళ్లి రిజిస్ట్రేషన్ నమోదు చేయించుకోవాలని ఎఒ జయలక్ష్మి రైతులకు తెలిపారు. ఆదివారం చిప్పగిరిలో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఆగ్రోస్టిక్ అనేది రైతులకు ప్రభుత్వ ప్రయోజనాలు, సేవలను పొందడంలో సహాయపడే ఒక వ్యవస్థని, రైతులకు ప్రభుత్వం నుంచి వచ్చే వివిధ పథకాలు అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ ఇతర రాయితీలు అందాలంటే తప్పకుండా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. వ్యవసాయ రంగాన్ని డిజిటలైజేషన్ చేయడంలో భాగంగా ఈ విధానం వచ్చిందన్నారు. రైతులు సమీపంలో ఉన్న రైతు సేవ కేంద్రాలలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్,విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్లు ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియను చేస్తారన్నారు. రైతు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, బ్యాంక్ అకౌంట్ పాస్ బుక్ , ఆధార్‌కు లింక్ అయినా ఫోన్ నెంబర్ తీసుకుని వెళ్తే సిబ్బంది రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేస్తారన్నారు. రైతులందరూ కూడా తప్పనిసరిగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

దేవరగట్టులో ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి - హోళగుంద



హోళగుంద మండలం కొత్తపేట, నేరనికి ,నేరనికి తండా, కొండ గుహలలో వెలసిన శ్రీ మాల మల్లేశ్వర సన్నిధిలో ఆదివారం సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారులు మల్లికార్జున, మల్లప్ప స్వాములు శ్రీ మాల మల్లేశ్వర లకు బిల్వార్చన, పంచామృత అభిషేకం చేసి పూజలు నిర్వహించారు. భక్తులు ఉదయం నుండి వివిధ వాహనాల్లో మొక్కులు తీర్చుకొని కొండ నుండి గిరి వరకు ప్రదక్షిణ చేస్తూ కుంకుమార్చన చేశారు. ప్రవేమట్లకు కుంకుంబండారం అంటిస్తూ తమ భక్తిని చాటుకున్నారు వచ్చిన భక్తులకు శ్రీ మాల మల్లేశ్వర సన్నిధిలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా హోళగుంద ఎస్ఐ బాల నరసింహులు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

ఉరుకుందలో రుద్రహోమం

ప్రజాశక్తి-కౌతాళం

జిల్లాలో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రాలలో ఒకటైన శ్రీ నరసింహ ఉరుకుంద ఈరన్న స్వామి పుణ్యక్షేత్రంలో రుద్రహోమం మృత్యుంజయ హోమం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆదివారం నూతన యాగశాల మండపంలో భక్తుల సమక్షంలో కమిషనర్ విజయరాజు ఈ కార్యక్రమాలు చేపట్టారు. స్వామి వారి భక్తులకు ఈ కార్యక్రమాల ద్వారా దైవభక్తి కల్పించి పుణ్య కార్యక్రమాలు వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. పర్యవేక్షకులు మల్లికార్జున వెంకటేష్, ప్రధాన అర్చకులు ఈరప్ప స్వామి, ఉప ప్రధాన అర్చకులు మహదేవ, ముఖ్య అర్చకులు నాగరాజు, ఈరన్న స్వామి, లోక రాజ్ స్వామి ఆలయ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

శ్మశాన వాటికలో కంపచెట్లు తొలగింపు

ప్రజ శక్తి- హాలహర్వి

మండల కేంద్రమైన హాలహర్వి స్మశానంలోని పిచ్చి మొక్కలు, ముళ్లకంప విపరీతంగా పెరిగిన దృష్ట్యా స్మశానంలోని ఆవరణలో ఇరువైపులా పెరిగిన ముళ్ల పొదలను తొలగించినట్లు సర్పంచ్ మల్లికార్జున తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు గ్రామంలోని స్మశాన వాటికలో వెంటనే జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టినట్లు తెలిపారు. గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొని వస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ముళ్ల కంప చెట్లను తొలగించిన సందర్భంగా పలువురు గ్రామస్తులు సర్పంచి మల్లికార్జున ను అభినందించారు.

మృతదేహం ఖననం అడ్డగింత

- శ్మశాన వాటికలో ఘర్షణ వాతావరణం
- తహసీల్దార్ జాప్యం వల్లే సమస్య తీరలేదంటున్న గ్రామస్తులు
- వీఆర్‌సి సమక్షంలో పాత శ్మశాన వాటికలోనే ఖననం

ప్రజాశక్తి - మంత్రాలయం

పోలీసుల సహకారంతో పాత శ్మశాన వాటికలో ఖననం చేస్తున్న ఎస్‌సిలు

మంత్రాలయం మండల చెట్నిహళ్లి గ్రామంలో మాల సామాజిక తరగతికి చెందిన బుడ్డన్న (43)అనే వ్యక్తి గుండెపోటుతో శనివారం రాత్రి మృతి చెందాడు. ఆదివారం స్మశాన వాటికలో మృతదేహాన్ని ఖననం చేసేందుకు గుంత తవ్వాలని వచ్చిన మృతుని బంధువులను సమీపంలో ఉన్న కుటుంబాల వారు ఇక్కడ పూడ్చకూడదంటూ అడ్డుకున్నారు. ఈ విషయాన్ని మాల సామాజిక తరగతి గ్రామంలోని బిసి సామాజిక తరగతి దృష్టికి తీసుకెళ్లి మద్దతు కోరారు. లేని పక్షంలో మీకు కూడా సహకరించబోమని చెప్పడంతో వారు కూడా ఈ సమస్యలో పాలు పంచుకొని ఎస్‌ఐ శివాంజల్‌కు ఫిర్యాదు చేశారు. స్పందించకుంటే మృతదేహంతో పాటు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపడతామని హెచ్చరించారు. వెంటనే స్పందించిన ఎస్‌ఐ శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చూడాలని గ్రామానికి చేరుకొని ఇరు వర్గాలను తన సిబ్బందితో చెదరగొట్టారు. ఈ సమస్య రెవెన్యూ పరిధిలో ఉంది కనుక విషయాన్ని తహసీల్దార్ రవికి చేరవేసి తక్షణమే వచ్చి పరిష్కారానికి దారి చూపాలని కోరారు. స్పందించిన ఆయన గ్రామ వీఆర్‌ఓ భీమయ్య భీమన్న గౌడ్ లను పంపించారు. గతం నుంచి కూడా ఇక్కడే స్మశానం ఉందని చెప్పడం వల్ల ఎస్‌ఐ బందోబస్తు మధ్య బుడ్డన్న మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించారు. చెట్నిహళ్లి గ్రామంలో నెలకొన్న స్మశాన వాటిక సమస్య తహసీల్దార్ రవి నిర్లక్ష్యం వల్లే సమస్య సమస్యగానే మిగిలిందని బిసి సామాజిక తరగతికి చెందిన టిడిపి నాయకులు వేమల నాగేష్, మేకల మల్లేష్, నాగరాజు, సర్పంచి అంజినయ్య, ఉప సర్పంచి వీరనాగప్ప, ఎంపిటిసి సభ్యులు రామాంజనేయులు, మాజీ సర్పంచి వెంకటేష్, అల్లింగప్ప తదితరులు ఆరోపించారు

జగనన్న కాలనీ భూసేకరణపై బహిరంగ చర్చకు వస్తారా

ఆదోని ఎమ్మెల్యేకు వైసిపి నేతల సవాల్

ప్రజాశక్తి-ఆదోని

మాటల గారడి తో నిరాధారమైన ఆరోపణలు చేయడం సరికాదని ,రైతులతో బహిరంగ చర్చకు తాము సిద్ధమని అందుకు ఎమ్మెల్యే పార్థసారథి సంసిద్ధమా అంటూ మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహులు, వైసిపి నాయకుడు చంద్రకాంత్ రెడ్డి సవాలు విసిరారు. ఆదివారం ద్వారక లాడ్జిలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఆదోని శివారులో జగనన్న కాలనీ భూ సేకరణలో అవినీతి అక్రమాలు జరిగాయని నిరాధారమైన ఫిర్యాదులు చేయడంతో ఎమ్మెల్యే అవివేకం బయట పడిందన్నారు. అధికారం చేపట్టి ఎనిమిది నెలలు అయినా నియోజకవర్గంలో ఒక్క అభివృద్ధి పనిచేయని ఎమ్మెల్యే వైసిపిపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. వైసిపి నాయకులపై కలెక్టరుకు నిరాధారమైన ఆరోపణలతో ఫిర్యాదు చేసి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేసినా ఎవరు నమ్మరన్నారు. ఎమ్మెల్యే వ్యవహారం చూస్తుంటే ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. జగనన్న కాలని నిర్మాణం కోసం సేకరించిన భూ కొనుగోళ్లలో వైసిపి నాయకుల ప్రమేయమే లేదన్నారు. అలా ఉందని నిరూపిస్తే కౌన్సిలర్ పదవులకు రాజీనామా చేస్తామన్నారు. అందుకు ఎమ్మెల్యే కూడా తన పదవికి రాజీనామా చేస్తారా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యేకు దమ్ము ధైర్యం ఉంటే జగనన్న కాలనీ కోసం భూములు విక్రయించిన 65 మంది రైతులను తీసుకువస్తే ఆదోని భీమాస్ సర్కిల్లో డిబేట్ పెట్టాలన్నారు. ప్రజల సమక్షంలో బహిరంగ చర్చకు తాము సిద్ధమన్నారు. ఫిర్యాదులో పేర్కొన్న 50 మంది వైసిపి నాయకులు చర్చలో ఉంటామని మరోపక్క ఎమ్మెల్యే ఉండి రైతులతో వారికి జరిగిన అన్యాయాన్ని చెప్పించాలన్నారు. భూ సేకరణలో ఏ ఒక్కరి ప్రమేయం ఉందని రుజువు అయిన ఆదోని వదిలి వెళతామన్నారని, అధికారులు సేకరించిన భూ వ్యవహారంలో నాయకుల ప్రమేయం ఉంటుందా అన్న ఇంగిత జ్ఞానం కూడా ఎమ్మెల్యేకు లేకపోవడం దౌర్భాగ్యం అన్నారు. ఆదోనిలో ఏది జరిగినా వైసిపి నాయకులపై బురద జల్లడం సమంజసం కాదన్నారు. కూటమిలో కుమ్ములాటలు సరిచేసి వైసిపి గురించి మాట్లాడితే బాగుంటుందన్నారు. అభివృద్ధికి తాము ఎప్పుడు అడ్డు కాదని, సహకరిస్తామని, మరోసారి స్పష్టం చేశారు. రాజకీయంగా బెదిరించేందుకే కొందరి కౌన్సిలర్ల పేర్లను అందులో పేర్కొన్నారని, అవసరమైతే పరువు నష్టం ధావ వేస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా లేనిపోని ఆరోపణలు మానుకొని ఆదోని అభివృద్ధిపై దష్టి సారించండన్నారు. సమావేశంలో కౌన్సిలర్లు సందీప్ రెడ్డి,రఘునాథ్ రెడ్డి,రాజేశ్వర రెడ్డి, ఫాయాజ్, అశోక్,నాయకులు వెంకటేశ్వర రెడ్డి,నాగరాజు, దుర్గప్ప, బిటి లక్ష్మన్న, మాధవరెడ్డి, వీరభద్ర రెడ్డి, శేసిరెడ్డి, మల్లికార్జున వున్నారు

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

ప్రజాశక్తి-ఆదోని

ఉచిత సంతాన సాఫల్య, కంటి , ఇన్‌టి, మెగా వైద్య పరీక్షా శిబిరానికి విశేష స్పందన వచ్చిందని నిర్వహకులు కాకుబళ్ నగేష్ తెలిపారు. ఆదివారం పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో ఆవోపా ఆధ్వర్యంలో వైద్య పరీక్ష శిబిరం నిర్వహించారు. నిర్వాహకులు కాకుబల్ నగేష్ మాట్లాడారు. 15 మంది డాక్టర్లతో 35 మంది వైద్య సహాయకులతో వైద్యశిబిరం సాగిందన్నారు. ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (అవోపా), వరల్డ్ అర్య వైశ్య మహాసభ (వామ్) సహకారంతో సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రైమ్ ప్లస్ ఫెర్టిలిటీ సెంటర్ కర్నూలు , శాంతిరాం ఆస్పత్రి నంద్యాల , మధు ఆస్పత్రి ఆదోని , ఎన్‌టిఆర్ వైద్య సేవ(ఆరోగ్య శ్రీ) , సహకారంతో శిబిరం నిర్వాహన సాగిందన్నారు. దాదాపు 968 పేషెంట్లు హాజరై వివిధ వైద్య విభాగాలలో ఉచిత సంప్రదింపులు, మందులు, వైద్య సేవలు పొందారన్నారు. అధ్యక్షుడు వంకదారు శ్రీనాథ్ గుప్తా మాట్లాడుతూ సంతాన సాఫల్యత కోసం దాదాపు 138 జంటలు హాజరైన ఈ క్యాంపుకు ఒక్కో జంటకు రూ.25 వేల వరకు విలువైన పరీక్షలు చేయించామన్నారు. దాదాపు 153 మంది ఉచిత స్కానింగులు, మొదలైనవి కర్నూలు ప్రైమ్‌ప్లస్ ఆసుపత్రిలో చేయడానికి ఏర్పాటు చేశామన్నారు. ఉచిత కంటి పరీక్షల ఆపరేషన్ల శిబిరం, అర్హులైన వారికి, డాక్టర్ సలహా మేరకు నంద్యాల శాంతిరాం హాస్పిటల్‌లో జరిగే ఉచిత కంటి ఆపరేషన్లకు, రాను పోను ఉచిత రవాణా సౌకర్యం కల్పిస్తా మన్నారు.ఆవోపా , వామ్ కార్యదర్శి రఘు, కోశాధికారి యాతగిరి వెంకటేశ్వర్లు , వెంకటేష్ బాబు, సభ్యులు కుప్పరాజేష్, రత్నయ్య, సురేష్, నాగరాజు, కిరణ్, అవోప, వామ్ మహిళా విభాగ్ అధ్యక్ష కార్యదర్శులు వంకదారుమమతా శ్రీ, శ్రీదేవి, అనిత, కవితా శ్రీ ఉన్నారు.

IN THE COURT OF CIVIL JUDGE
(JUNIOR DIVISION) :DHONE
O.S.NO.448/2024
ANDHRA PRAGATHI GRAMEENA BANK
REP BY ITS BRANCH MANAGER,
VELDURTHI. ...PLAINTIFF
VS
D2: వల్లెపు రాములమ్మ భర్త లేట్ వి.పెద్ద గిడ్డయ్య,
R/O గుంటుపల్లి గ్రామం, వెల్దుర్తి మండలం.
...DEFENDANT NO.2

రెండవ ప్రతివాది సమన్స్

పై దావాను బ్యాంకు వారు లోను రికవరి కోసం అప్పుదారుని పైన మరియు నీపైన పై కోర్టు నందు దావా దాఖలు చేసారు. నీవు కోర్టు సమన్స్ తీసుకొనక తప్పించుకొని తిరుగుచున్నావు. కావున 06-03-2025 వ తారుకున ఉ।। 10:30 గం।।లకు పై కోర్టు నందు నీవు కాని నీ తరపున వకీలు గాని హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనంతన నీవరోక్షమునందు తీర్మానించబడును.

(కోర్ట వారి ఉత్తర్వు మేరకు)

వాయిదా తేది :06-03-2025

M.GOPAL REDDY,
B.COM, B.L.,
ADVOCATE,
DHONE, NANDYLA DIST.
CELL : 9440557898

IN THE COURT OF PRINCIPAL
SENIOR CIVIL JUDGE: KURNOOL
I.A. No.5/2025 in .S.No.33/2017
Sree Neelakanteswara Swamy Temple,
Joharapuram, Rep.bty its Chairman Yellappa
...Petitioner/D6
-Versus-
P.Nadipi Naganna (died) by his LR's and
others. ...Respondents/ Plaintiffs and D1 to D5
NOTICE TO RESPONDENTS
No.7 TO11 (Defendants No 1 to 5)
R7) Prakash Rao, S/o Naganna @ Arlappa,
R/o Joharapuram Village,
Kurnool Mandal and Dist.
R8) Ananda Rao, S/o Naganna,
R9) Smt. Vivekavathi, W/o Ananda Rao,
RI0) Rajesh, S/o Ananda Rao,
R11) Lavanya, W/o Vijaya Prasad,
8 to 1I are residents of 3rd Floor,
M.S.Residency, Opp. Balaji Nursing Home,
N.R.Peta, Kurnool.

In the above Suit in I.A.No. 5 of 2025 in O.S.No. 33 of 2017, theHonorable Senior Civil Judge Court, Kurnool ordered Notice to Respondents No. 7 to 11 (DI to 5) and posted to 28.02.2025 for your appearance. Hence take notices and appear before the above said Honoralble Court on 28.02.2025 at 10.30 A.M either in person or through an Advocate and file your objections. If you fail to do so the said petition will be decided ex-parte.

(By order of the Court)
A.V.SUBRAMANYAM,
Advocate for the Petitioner/D6
KURNOOL.
Cell. No. 94402 94535

మిరపకు గిట్టుబాటు ధర కల్పించాలి

రైతు సంఘం డిమాండ్

ప్రజాశక్తి-కౌతాళం



కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతంలో సాగు అయిన మిరప పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని ఎపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కె.మల్లయ్య, మండల కార్యాదర్శి బి.ఈరన్న డిమాండ్ చేశారు. ఆదివారం మిరప పంట సాగు చేసిన రైతుల వద్దకు వెళ్లి పంట దిగుబడి ధరల పరిస్థితి రైతు సంఘం బృందంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుంగభద్ర దిగువ కాల్వ కింద గత రెండు సంవత్సరాలు నుంచి సాగుచేసిన మిరప పంటకు సరైన ధర లేక రైతులు దివాలా తీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మిరప పంటకు క్వింటాలకు రూ.50 వేల ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. మార్కెట్లలో రోజు రోజుకు మిరప ధర పడిపోవడంతో నిల్వ చేసిన మిరపను కొనే దిక్కు లేక మిర్చిని పొలాల్లోనే వదిలేస్తున్న దారుణమైన పరిస్థితులు నెలకొన్నదని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రైతుల బాధలు పట్టలేదని విమర్శించారు. గత సంవత్సరం ఎసిలో నిల్వచేసిన మిరపను ఎవరు కొనే దిక్కు లేక రైతులు అప్పుల పాలయ్యారన్నారు. ఒక ఎకరాకి మిరప సాగుకు రూ.లక్ష పైబడి పెట్టుబడి ఖర్చు అవుతుందన్నారు. ఒక ఎకరాకు మిరప ప్రస్తుతం మూడు, నాలుగు క్వింటాళ్లకు మించి దిగుబడి రావడం లేదన్నారు. ప్రభుత్వం మిర్చి రైతులను ఆదుకోవాలని, పొలాల్లో ఉన్న రైతుల దగ్గరకు రైతు సంఘంగా వెళ్లి పంటను పరిశీలించి వాళ్ళ బాధలను తెలుసుకున్నామన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి మిరప పంటకు గిట్టుబాటు ధర కల్పించి, మిరప పంటకు బీమా సౌకర్యం కల్పించాలని, రైతులు మిరప పంటకు బ్యాంకుల్లో తీసుకున్న రుణాలను రద్దుచేసి ఆదుకోవాలని అన్నారు.

IN THE COURT OF PRINCIPAL
SENIOR CIVIL JUDGE:: KURNOOL
O.S.No.33/2017
1) P.Nadipi Naganna (died)
S/o P.Venkataiah, Hindu, Maor,
2) Venkateswarlu
S/o late P.Nadipi Naganna, Hindu, Major
3) P.Ch.Venkataiah
S/o late P.Nadipi Naganna, Hindu, Major
4) Pedda Venkataiah
S/o late. P.Nadipi Naganna, Hindu, Major,
5) P.Madhava Swamy
S/o late. P.Nadipi Naganna, Hindu, Major,
6) Venkataiah s/o late,. P.Nadipi Naganna
Hindu, Major,
All are residents of Joharapuram Village,
Kurnool Town. ...Plaintiffs
-Versus-
1) Prakash Rao S/o Naganna,
@ Arlappa, Hindu, Major,
R/o Joharapuram Village,
Kurnool Mandal & Dist.
2) Ananda Rao S/o Naganna, Hindu, Major,
3) Smt. Vivekavathi W/o Ananda Rao,
Hindu, Major.
4) Rajesh s/o Ananda Rao ,Hindu, Major,
5) Lavanya W/o Vijaya Prasad, Hindu, Major,
All are residents of 3rnd Floor, MS. Residency,
Opp. Balaji Nursing Home,"N.R. Peta, Kurnool.
6) Sree Neclakanteswara Swany Temple,
Joharapuram, Rep.bty its Chairman Yellappa.
...Defendants
SUMMONS TO DEFENDANTS No. 1 to 5
1) Prakash Rao, S/o Naganna @ Arlappa,
R/o Joharapuram Village,
Kurnool Mandal and Dist.
2) Ananda Rao, Sfo Naganna,
3) Smt. Vivekavathi, Wlo Ananda Rao,
4) Rajesh, S/o Ananda Rao,
5) Lavanya, W/o Vijaya Prasad,
2 to 5 are residents of 3nd Floor, .S.Residency,
Opp. Balaji Nursing Home, NR.Peta, Kumool.

In the above Suit O.S. No. 33 of 2017, the Honorable Senior Civil Judge Court, Kurnool ordered summons to D1 to 5 and posted to 28.02.2025 for your appearance, Hence take summons and appear before the above said Honorable Court on 28.02.2025 at 10.30 A.M either in person or through an Advocate and file your objections. If you fail to do so the said suit will be decided ex parte.

(By order of the Court)
A.V.SUBRAMANYAM,
Advocate for the Petitioner/D6
KURNOOL.
Cell. No. 94402 94535

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి- ఎమ్మిగనూరు రూరల్

ఎమ్మిగనూరు మండలం నవోదయ స్కూల్ ప్రిన్సిపల్ పద్మావతి ఆధ్వర్యంలో 11వ బ్యాచ్‌కు సంబంధించిన నవోదయ పూర్వపు విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఐలవ్‌యు జెఎన్‌వి కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ ప్రారంభించారు. 1997 నుండి 2004 వరకు సీనియర్ , జూనియర్ విద్యార్థులు కలిసి స్కూలుకు విద్యార్థులకు సోలార్ హీటర్ పంపిణీ చేశారు. నవోదయ స్కూలులో చదివిన విద్యార్థులు ఉన్నత స్థాయికి అంచలంచలుగా ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్నందుకు స్కూల్ ప్రిన్సిపల్‌గా రావడం గర్వాంగా చెప్పుకుంటానని పూర్వపు విద్యార్థులకు ప్రిన్సిపల్ తెలిపారు. పూర్వపు విద్యార్థులు నవోదయ ప్రిన్సిపల్‌ను శాలువాలతో సన్మానించారు. వైస్ ప్రిన్సిపల్ చందిరియన్ మాట్లాడుతూ ఇలాంటివి ముందు ముందు కూడా జరగాలని పూర్వపు విద్యార్థులకు తెలిపారు. కార్యక్రమానికి విద్యాలయంలో చదివిన ఒకటో బ్యాచ్ విద్యార్థి ప్రస్తుతం రాజంపేట జిల్లా జడ్జి ఎస్.ప్రవీణ్ కుమార్, హుస్సేన్‌బాష పూర్వపు విద్యార్థి సెక్రటరీ, ఎకె. బసవరాజు కోఆర్డినేటర్, శివ రాముడు, రమేష్ సాగర్ , వారి సతీమణి , వోదయ స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ మఠంలో ఘనంగా ద్వాదశి పూజలు

ప్రజాశక్తి-మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమెన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో ద్వాదశి పూజలను పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్రతీర్థులు ఘనంగా నిర్వహించారు. ఆదివారం ద్వాదశి తిథిని పురస్కరించుకుని రాఘవేంద్రస్వామి మూల బృందావనానికి పూజారులు నిర్మాల్యం చేసి తులసి అర్చనతో పంచామృతాభిషేకం వంటి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం బృందావనాన్ని స్వర్ణ కవచాలతో పట్టు వస్త్రాలతో వివిధ రకాల పూల మాలలు వేసి అందంగా అలంకరించారు. పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్రతీర్థులు రాఘవేంద్రస్వామి ఆరాధ్య దైవమైన మూల రాములకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రాఘవేంద్రుని బృందావనాన్ని దర్శించుకొని నైవేద్య సమర్పణలో మంగళ హారతులు ఇచ్చారు.

పబ్లిక్ నోటీస్

తేది:10-02-2025

కర్నూల్ జిల్లాకి చెందిన అనేక సర్వే నంబర్లలో ఉన్న డ్రై అగ్రికల్చర్ భూములను మా క్లయింట్ **సాయిరామ్ ప్రాజెక్ట్ సర్వీసెస్, బెంగళూరు** వారు భూమి యజమానుల వద్ద నుండి కొనుగోలు చేయాలని భావిస్తున్నట్లు సాధారణ ప్రజలకు సమాచారం అందించారు. ఆ సమాచారం మేరకు కొందరు భూమి యజమానులు మా క్లాయింట్ వారికి భూములు అమ్ముటకు సమ్మతించారు. భూమి మరియు దాని యజమానుల వివరాలు షెడ్యూల్ పోర్షన్‌లో క్రింద పేర్కొనబడ్డాయి. ఈ క్రింద పేర్కొన్న యజమానులు వారు వారి షెడ్యూల్ ఆస్తులపై సంపూర్ణ యజమాన హక్కులు కలిగి సదరు భూములపై స్వాధీన అనుభవంతో ఉన్నారు.

ఏదైనా వ్యక్తి / ఆ సంస్థ / బ్యాంక్ లేదా ఆర్థిక సంస్థ ఏదైనా హక్కు, టైటిల్, క్లెయిమ్, ప్రయోజనం, ఎస్టేట్, వాటా, డిమాండ్ లేదా మరియేతర హక్కు కలిగి ఉంటే లేదా సేల్, బదిలీ ద్వారా షెడ్యూల్ ప్రాపర్టీలు లేదా దానిలోని ఏదైనా భాగానికి సంబంధించి ఏదైనా స్వభావం కలిగి ఉంటే లేదా క్లెయిమ్ చేస్తే, మార్పిడి, అసైన్‌మెంట్, ఛార్జ్, దానము, ఒడంబడిక, ట్రస్ట్, లైసెన్స్, అద్దె, వాటా, ఉప-అద్దె, వారసత్వం, దావా, అనుమతి, లీజు, ఉప-లీజు, తాత్కాలిక హక్కు, తనఖా, సడలింపు, రూపకల్పన, బిక్వెస్ట్, హైపోథెకేషన్, భారాలు, స్వాధీనం అభివృద్ధి హక్కులు, పార్ట్ పెర్‌ఫార్మెన్స్‌లో స్వాధీనం, భాగస్వామ్యం, కుటుంబ ఏర్పాటు / సెటిల్‌మెంట్, లిస్ పెండెన్‌లు, ఏదైనా న్యాయస్థానం యొక్క డిక్రీ ఆర్డర్ లేదా ఎలాగైనా, చట్టం యొక్క ఆపరేషన్ ద్వారా లేదా మరేదైనా, మద్దతు పత్రాలతో పాటుగా తమ అభ్యంతరాలను దాఖలు చేయవలసి ఉంటుంది. ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుండి 7 (ఏడు) రోజులలోపు అభ్యంతరాలను ఈ క్రింద కనపరచిన చిరునామా నందు దాఖలు చేయడంలో విఫలమైతే, షెడ్యూల్‌లో లేదా దాని మీద లేదా దానికి సంబంధించి ఎలాంటి ప్రతికూల హక్కు, టైటిల్ ఆసక్తి, వాటా, దావా లేదా డిమాండ్ ఉండదని భావించబడుతుంది. ఆస్తి వివరములు.

భూమి మరియు దాని యజమానుల షెడ్యూల్ మరియు వివరాలు వరుసగా

వ. నం.	రైతు పేరు	సర్వే నెం.	సేల్ ల్యాండ్	గ్రామం	మండలం
1	అల్లిగి లక్ష్మీదేవి W/o రంగస్వామి	300-1	5.00	నగరదోన	చిప్పగిరి
2	ఎన్ విజయకుమార్ రెడ్డి S/o చంద్రారెడ్డి	291-A2	1.86	నగరదోన	చిప్పగిరి
		291-D2	1.84	నగరదోన	చిప్పగిరి
		295-FC	0.44	నగరదోన	చిప్పగిరి
3	ఒంటెలి లక్ష్మి W/o O. రంగస్వామి	291-A3	0.93	నగరదోన	చిప్పగిరి
		291-D3	0.92	నగరదోన	చిప్పగిరి
		295-FD	0.22	నగరదోన	చిప్పగిరి
4	ఒంటెలి రంగస్వామి S/o సుంకన్న	291-A3	0.93	నగరదోన	చిప్పగిరి
		291-D3	0.92	నగరదోన	చిప్పగిరి
		295-FD	0.22	నగరదోన	చిప్పగిరి
5	ఎన్ రాజశేఖర రెడ్డి S/o రామి రెడ్డి	289-A1	2.39	నగరదోన	చిప్పగిరి
6	కురువ మల్లికార్జున S/o కె లింగన్న	282-2	3.68	నగరదోన	చిప్పగిరి
7	బాపురం గోవర్ధన్ రెడ్డి S/o బి శివ రామిరెడ్డి	283-B1A	1.64	నగరదోన	చిప్పగిరి
		283-B2A	0.28	నగరదోన	చిప్పగిరి
		291-A1	0.31	నగరదోన	చిప్పగిరి
		291-D1	0.30	నగరదోన	చిప్పగిరి
8	బాపురం నాగరత్నమ్మ W/o శివ రామి రెడ్డి	295-FA	0.52	నగరదోన	చిప్పగిరి
9	అలిగి సోమ శేఖర్ S/o సోమ కొండప్ప	300-1	3.83	నగరదోన	చిప్పగిరి
10	నాగరడోన చంద్రారెడ్డి S/o నరసింహా రెడ్డి	297	0.52	నగరదోన	చిప్పగిరి
		303/1	1.25	నగరదోన	చిప్పగిరి
11	బోయ రామాంజినేయులు S/o పుల్లన్న	297	2.00	నగరదోన	చిప్పగిరి
		303/1	1.80	నగరదోన	చిప్పగిరి
12	కొత్తకోట అశోక్ S/o రామాంజినేయులు	289-C2A	3.00	నగరదోన	చిప్పగిరి
13	గొల్ల రంగమ్మ W/o G. పెద్ద హనుమన్న	289-C2A	2.68	నగరదోన	చిప్పగిరి
		290-A	0.45	నగరదోన	చిప్పగిరి
14	పి వెంకట రాములు S/o చెంచయ్య	291-B	1.66	నగరదోన	చిప్పగిరి
		291-E	2.43	నగరదోన	చిప్పగిరి
		295-FB	1.39	నగరదోన	చిప్పగిరి
15	షేక్ జమ్రుద్ బి D/o షేక్ అదమ్ సాబ్	292-B2	2.60	నగరదోన	చిప్పగిరి
16	నగరదోన పురుషోత్తంరెడ్డి S/o నరసింహా రెడ్డి	297	0.52	నగరదోన	చిప్పగిరి
		303/1	1.01	నగరదోన	చిప్పగిరి
17	నగరదోన చిన భాస్కర్ రెడ్డి S/o రామి రెడ్డి	288-1A	2.00	నగరదోన	చిప్పగిరి
		289-A1	0.38	నగరదోన	చిప్పగిరి
18	పసల సుంకయ్య S/o రామాంజిని	302-B	3.00	నగరదోన	చిప్పగిరి
19	పసుల నెట్టేకల్లు S/o గాదెప్ప	302-B	3.00	నగరదోన	చిప్పగిరి
20	పసల ఆంజనేయులు S/o సుంకన్న	302-B	2.65	నగరదోన	చిప్పగిరి
		306	1.17	నగరదోన	చిప్పగిరి
21	పసల రామ సంజీవయ్య S/o సుంకయ్య	302-B	2.66	నగరదోన	చిప్పగిరి
		306	1.18	నగరదోన	చిప్పగిరి
22	పసుల ధనలక్ష్మి W/o పి సూరి నారాయణ	302-B	2.66	నగరదోన	చిప్పగిరి
		306	1.17	నగరదోన	చిప్పగిరి
23	అడిలిగి బలికొండప్ప S/o అడిలిగి సోమ కొండప్ప	300/1	4.46	నగరదోన	చిప్పగిరి
24	కురువ అరుణమ్మ W/o Late కె సుధాకర్	531-A	3.77	నేమకల్	చిప్పగిరి
25	కురువ పార్వతి W/o K గిడ్డయ్య	531-A	1.90	నేమకల్	చిప్పగిరి
26	కురువ నాగరాజు S/o కారుమంచి	529	2.20	నేమకల్	చిప్పగిరి
		527	0.30	నేమకల్	చిప్పగిరి
27	కురువ బాల సుంకయ్య S/o కారుమంచి	529	2.50	నేమకల్	చిప్పగిరి
28	కురువ నాగమ్మ W/o. కారుమంచి @కరుబంచప్ప	526	1.00	నేమకల్	చిప్పగిరి
		527	1.00	నేమకల్	చిప్పగిరి
		529	1.00	నేమకల్	చిప్పగిరి
29	వడ్డె లక్ష్మీదేవి W/o తిక్కన్న	847-A	3.10	నేమకల్	చిప్పగిరి
30	వడ్డే రంగమ్మ W/o వడ్డే కేశయ్య	848-A	2.43	నేమకల్	చిప్పగిరి
		849-B	1.02	నేమకల్	చిప్పగిరి
31	కురువ సుంకమ్మ W/o గాదిలింగ (లేట్)	847-A	3.10	నేమకల్	చిప్పగిరి
32	కెంచల సుంకయ్య S/o K నాగన్న	533	3.00	నేమకల్	చిప్పగిరి
33	గుండ్లకొండ బొజ్జన్న S/o తిమ్మప్ప	533	3.37	నేమకల్	చిప్పగిరి
34	బంగారు సోమలింగప్ప @ సుమన్ S/o జయరామప్ప	1113	8.30	మొలగవల్లి	ఆలూరు
35	బంగారి గురుస్వామి S/o B సోమన్న	1113	3.40	మొలగవల్లి	ఆలూరు
36	బంగారి రామకృష్ణ S/o నౌనేపాటి	1113	5.00	మొలగవల్లి	ఆలూరు
37	బంగారి నాగరాజు S/o B నౌనేపాటి	1113	3.30	మొలగవల్లి	ఆలూరు
38	జంగం దేవేంద్ర S/o వీరారెడ్డి	1117/A	20.00	మొలగవల్లి	ఆలూరు
39	గోనిగండ్ల రవి కుమార్ S/o G నారాయణప్ప	1115	3.63	మొలగవల్లి	ఆలూరు
		1116	5.22	మొలగవల్లి	ఆలూరు
		1119	2.46	మొలగవల్లి	ఆలూరు
40	గొల్ల రవి S/o G గోవిందప్ప	1118	4.00	మొలగవల్లి	ఆలూరు
41	నేసే ఈరన్న S/o నేసే బాలప్ప	1135	8.22	మొలగవల్లి	ఆలూరు
42	కంది సుశీలమ్మ W/o కంది రామకృష్ణ	1120	4.75	మొలగవల్లి	ఆలూరు
43	వి. రెడ్డిగారి నీలకంఠరెడ్డి S/o వి. దేవిరెడ్డి	1114	1.78	మొలగవల్లి	ఆలూరు
		1115	4.40	మొలగవల్లి	ఆలూరు
44	వి.మల్లేష్ రెడ్డి S/o వి. దేవిరెడ్డి	1115	4.45	మొలగవల్లి	ఆలూరు
45	బి.పద్మనాభం S/o బి తిప్పయ్య	1129	2.33	మొలగవల్లి	ఆలూరు
		1132-A	3.97	మొలగవల్లి	ఆలూరు
		1132-B	0.46	మొలగవల్లి	ఆలూరు
46	జి శారదమ్మ W/o బజరప్ప	1129	2.33	మొలగవల్లి	ఆలూరు
		1130-B	0.15	మొలగవల్లి	ఆలూరు
		1130-C	0.67	మొలగవల్లి	ఆలూరు
		1132-C	2.18	మొలగవల్లి	ఆలూరు
47	బంగారు నరసింహులు S/o B తిప్పయ్య	1129	2.34	మొలగవల్లి	ఆలూరు
		1132-B	2.51	మొలగవల్లి	ఆలూరు
		1132-C	0.49	మొలగవల్లి	ఆలూరు
48	బంగారు రామాంజినేయులు S/o B నారాయణప్ప	1129	6.53	మొలగవల్లి	ఆలూరు
49	బంగారి రామకృష్ణ S/o B బసప్ప	45-B1	4.29	హత్తిబెలగల్	ఆలూరు
50	బంగారి నీలమ W/o B రామకృష్ణ	45-A	5.71	హత్తిబెలగల్	ఆలూరు
51	గొల్ల నవిత W/o గొల్ల రంగస్వామి	46-B1	2.00	హత్తిబెలగల్	ఆలూరు
52	కొత్తకోట రామాంజినేయులు S/o K పెద్ద హనుమప్ప	46-B1	5.00	హత్తిబెలగల్	ఆలూరు
53	కొత్తకోట హనుమంతప్ప S/o అంజినయ్య	46 -B1	1.80	హత్తిబెలగల్	ఆలూరు
54	బిల్లా శాంతమ్మ W/o B సుంకప్ప లేట్	45-A	2.54	హత్తిబెలగల్	ఆలూరు

శ్రీ సందె చెన్నయ్య, న్యాయవాది, డి.నెం.2/63 తిమ్మాపురం గ్రామం, గుంతకల్ (మండల్)- 515801, అనంతపురం జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, సెల్ : 9391823479